మైక్రో ఇరిగేషన్ ఇంజినీర్‌కు దరఖాస్తుల ఆహ్వానం

జనగామ చౌరస్తా, అక్టోబర్ 30: జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమశాఖ కార్యాలయంలో సూక్ష్మ సేద్య పథకంలో ఔట్ సోర్సింగ్ మైక్రో ఇరిగేషన్ ఇంజినీర్ పోస్టుకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని ఆ శాఖ జిల్లా అధికారి బీ శ్రీధర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీటెక్ అగ్రికల్చర్ ఇంజినీరింగ్‌తో పాటు బిందు, తుంపర్ల సేద్యంపై అవగాహన, మూడేళ్ల అనుభవం కలిగి ఉండాలని, ఎంపికైన అభ్యర్థికి రూ.32,393 వేతనం ఉంటుందని పేర్కొన్నారు. నవంబర్ 5వ తేదీ సాయంత్రం 5గంటల్లోగా కలెక్టరేట్‌లోని ఉద్యాన, పట్టు పరిశ్రమలశాఖలో దరఖాస్తులు సమర్పించాలని కోరారు. మరిన్ని వివరాలకు సెల్ నంబర్ 8977714094, 73960 56663లో సంప్రదించాలని తెపారు.

షాపింగ్ మాల్‌లో మళ్లీ మంటలు

జనగామ చౌరస్తా, అక్టోబర్ 30: జిల్లా కేంద్రంలోని విజయ షాపింగ్ మాల్ పైఅంతస్తులో బుధవారం మళ్లీ మంటలు అంటుకున్నాయి. చుట్టుపక్కలకు దట్టమైన పొగలు వ్యాపించగా స్థానికులు భయాందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న అగ్నిమాపకశాఖ సిబ్బంది ఫైరింజన్ సాయంతో మంటలను ఆర్పేశారు. షాపింగ్‌మాల్ పక్కనున్న ఇతర దుకాణాదారులు ఎప్పుడు ఏం జరుగుతుందోనన్న ఆందోళనలో ఉన్నారు.

ఫైర్ సేఫ్టీపై తనిఖీలు చేయాలి

జనగామ చౌరస్తా, అక్టోబర్ 30: జిల్లా కేంద్రంలోని అన్ని షాపింగ్ మాల్స్‌తోపాటు ఇతర వ్యాపార, వాణిజ్య సముదాయాలపై ఫైర్ సేఫ్టీ తనిఖీలు నిర్వహించాలని కోరుతూ బుధవారం అగ్నిమాపక శాఖ అధికారులకు లేబర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరమ్ కన్వీనర్, అడ్వకేట్ రాగళ్ల శ్రీహరి వినతిపత్రం సమర్పించారు. ఆయన మాట్లాడుతూ అగ్ని ప్రమాదాల నివారణపై వ్యాపారులు, ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఫైర్ సేఫ్టీ, ఎన్‌వోసీ లేని వ్యాపార సముదాయాలకు నోటీసులు జారీ చేయాలని పేర్కొన్నారు.

2న బీసీ కమిషన్ సమావేశం

జనగామ చౌరస్తా, అక్టోబర్ 30: రాష్ట్ర బీసీ కమిషన్ సమావేశం నవంబర్ 2వ తేదీన హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో జరుగుతుందని జనగామ జిల్లా బీసీ అభివృద్ధిశాఖ అధికారి బీ రవీందర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని బీసీ కులాల విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు, యువకులు, మేధావులు పాల్గొని ఆర్థిక, సామాజిక, రాజకీయ అభివృద్ధి సామర్థ్యాల పెంపుపై వినతిపత్రాలు, డాక్యుమెంటరీ రూపంలో కమిషన్‌కు సమర్పించాలని పేర్కొన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయిలో బీసీ కమిషన్ ఈ సమావేశం నిర్వహిస్తుందని తెలిపారు.

విద్యార్థుల వివరాలను పక్కగా నమోదు చేయాలి

రఘునాథపల్లి, అక్టోబర్ 30: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న ప్రతి విద్యార్థి వివరాలను యుడైస్ ప్లస్‌లో పక్కాగా నమోదు చేయాలని ఏఎస్ఓ శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. మండలంలోని సెయింట్ ఆల్ఫోన్స్, సెయింట్ మేరీ, మోడల్ స్కూల్, సరస్వతి శిశుమందిర్‌ను బుధవారం ఆయన సందర్శించారు. అనంతరం మాట్లాడుతూ యుడైస్ ప్లస్‌లో 12 అంకెల నంబర్‌పై వారి విద్య కొనసాగించేందుకు వీలుంటుందని తెలిపారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎంఐఎస్, సీఆర్‌పీలు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043, 9866584455.
NTW-326503

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

పాలకుర్తి: పార్టీ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ శ్రేణుల సంబురాలు

కొడకండ్ల: పటాకులు కాలుస్తున్న బీఆర్ఎస్ నాయకులు

విద్యుత్‌చార్జీల పెంపు తిరస్కరణ బీఆర్ఎస్ విజయమే..

- నియంత్రణ మండలి వద్ద వాదనలు వినిపించిన కేటీఆర్
- పటాకులు కాల్చి, స్వీట్లు పంచిన పార్టీ శ్రేణులు

దేవరుప్పుల: మండల కేంద్రంలో బీఆర్ఎస్ కార్యాలయం ముందు పటాకులు కాల్చుతున్న శ్రేణులు

దేవరుప్పుల, అక్టోబర్ 30: బీఆర్ఎస్ పార్టీ పోరాట ఫలితంగానే విద్యుత్‌చార్జీలను పెంచే ప్రభుత్వ ప్రతిపాదనను విద్యుత్ నియంత్రణ మండలి తిరస్కరించిందని బుధవారం జిల్లాలో పార్టీ శ్రేణులు సంబురాలు జరుపుకున్నారు. దేవరుప్పుల మండల కేంద్రంలో పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ నేతృత్వంలో శ్రేణులు పటాకులు కాల్చారు. మండల నాయకులు పల్లా సుందరరాంరెడ్డి, బస్వ మల్లేశ్, ఏల సుందర్, చింత రవి పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఓ వైపు 200 యూనిట్ల వరకు విద్యుత్ చార్జీలు మాఫీ చేసి, మరోవైపు విద్యుత్ చార్జీలను పెంచి ఇతర వర్గాలపై భారం మోపడాన్ని విద్యుత్ వినియోగదారులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్న తరుణంలో సిరిసిల్లలో విద్యుత్ నియంత్రణ మండలి ఏర్పాటు చేసిన ప్రజాభిప్రాయ సేకరణలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తన వాదనలు గట్టిగా వినిపించారని తెలిపారు. నిజానిజాలను పరిశీలించిన మండలి విద్యుత్‌చార్జీలు పెంచాలన్న ప్రభుత్వం ప్రతిపాదనలను తిరస్కరించిందన్నారు. బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన నిలిచి ప్రభుత్వం మెడలు వంచిందని, ఈ విజయం నేపథ్యంలో కేటీఆర్, మాజీ మంత్రి ఎర్రబెల్లి పిలుపుమేరకు సంబురాలు చేస్తున్నట్లు తెలిపారు. మాజీ ఎంపీపీ కొల్లూరు సోమయ్య, కారుపోతుల భిక్షపతి, కుతాటి నర్సింహులు, జోగు సోమనర్సయ్య, గండిపల్లి యాకయ్య, అనంతోజు కృష్ణమూర్తి, చిలుపురం సోమయ్య, మేకల సంపత్, చింత యాదగిరి, దశరథ, గొడిశాల మల్లేశ్, లొడంగి వెంకన్న, బస్వ వెంకన్న, పందెనబోయిన మధు, శ్రీకాంత్, అరుణ్, శివరాత్రి శ్రీనివాస్ ఉన్నారు.

ప్రజలపై భారం పడకుండా అడ్డుకున్న బీఆర్ఎస్

పాలకుర్తి: మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ఎదుట పార్టీ శ్రేణులు పటాకులు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, తాజా మాజీ జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాసరావు, ఎఫ్ఎస్‌సీఎస్ బ్యాంక్ చైర్మన్ బొబ్బల అశోక్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలపై రూ.18,500కోట్ల భారాన్ని మోపకుండా బీఆర్ఎస్ పార్టీ అడ్డుకుందన్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతున్నారని తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు మాచర్ల ఎల్లయ్య, ఎండీ మదార్, కడుదుల కర్ణాకర్‌రెడ్డి, గడ్డం కిరణ్, దారావత్ యాకూబ్‌నాయక్, సంపత్ శ్రీపాల్‌రెడ్డి, పోశాల వెంకన్న, మాటూరి యాకయ్య, వీరమనేని తిమ్మారావు, కత్తి సైదులు, కమ్మగాని వెంకటేశ్, వెంకట్‌నాయక్, జోగు గోపీ, గర్వందుల మల్లేశ్, జంపాల రాజు, గడ్డం హరికృష్ణ, దొంతమల్ల గణేశ్, గర్వందుల మధు, బానోత్ మహేందర్, వేణి ధర్‌రావు, రాజు మహ్మద్, దండిగాల్ల వెంకన్న పాల్గొన్నారు.

బీఆర్ఎస్ విజయం

కొడకండ్ల: మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సిందే రామోజీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం ఎదుట పటాకులు కాల్చి సంబురాలు జరుపుకున్నారు. ఆయన మాట్లాడుతూ విద్యుత్‌చార్జీల పెంపు ప్రతిపాదనలను విద్యుత్‌చార్జీల నియంత్రణ మండలి తిరస్కరించడం బీఆర్ఎస్ విజయమని అన్నారు. జీసీసీ మాజీ చైర్మన్ గాంధీనాయక్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పేరం రాము, రైతుబంధు మాజీ అధ్యక్షుడు దీకొండ వెంకటేశ్వర్‌రావు, సొసైటీ వైస్ చైర్మన్ మేటి సోమరాములు, పట్టణ అధ్యక్షుడు మసురం వెంకటనారాయణ, చెంచు రాజిరెడ్డి పాల్గొన్నారు.

జనగామ మార్కెట్‌లో ఆగమాగం

- అకాల వర్షానికి తడిసి ముద్దయిన ధాన్యం
- కొనుగోలు చేసినవి తరలించే దిక్కులేదు
- తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలి
- జిల్లా అదనపు కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడిన జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

జనగామ మార్కెట్‌లో వాన నీటిని ఎత్తిపోస్తున్న రైతులు
ధాన్యాన్ని తీసేందుకు చిన్నమోటర్‌తో నీటిని తోడేస్తున్న రైతులు

జనగామ, అక్టోబర్ 30 (నమస్తే తెలంగాణ): అకాల వర్షం జనగామ వ్యవసాయ మార్కెట్‌లో ధాన్యం రైతులను ఆగమాగం చేసింది. బుధవారం మధ్యాహ్నం మోస్తరుగా.. సాయంత్రం భారీగా కురిసిన వానతో యార్డులో అమ్మకానికి తెచ్చిన వడ్లు నీటి పాలయ్యాయి. అధికారులు కొనుగోలుకు తేమ సాకుతో తిరకాసు పెట్టడంతో ఆరబెట్టుకున్న ధాన్యం తడిసి ముద్దయ్యింది. క్వింటాళ్ల కొద్ది ధాన్యం వర్షపు నీటిలో కొట్టుకుపోయింది. మార్కెట్ యార్డుకు ధాన్యం తెస్తే మద్దతు ధరకు అమ్ముకోవచ్చన్న రైతు ఆశలు ఆవిరయ్యాయి. అకస్మాత్తుగా వచ్చిన వర్షం రైతులను నిండా ముంచింది. ఆరబెట్టిన దాదాపు మూడు వేలకు పైగా బస్తాల ధాన్యంతోపాటు కొనుగోలు చేసి తూకంవేసిన రెండు వేల బస్తాలు సైతం వర్షానికి తడిసిపోయాయి. మార్కెట్‌లో కొనుగోలు చేసిన బస్తాల తరలింపునకు లారీల కొరతకు తోడు వాటిని ఎత్తేందుకు హమాలీలు లేకపోవడంతో అటు ఆరబెట్టిన ధాన్యంతో పాటు బస్తాల్లో నింపిన ధాన్యం కూడా వర్షంలో నానిపోయింది. వర్షపు నీటిలో మునిగిపోయిన ధాన్యాన్ని సేకరించేందుకు రైతులు సొంతంగా 1హెచ్‌పీ మోటర్లను సమకూర్చుకొని వరదనీటిని బయటకు తోడేందుకు భార్యా, బిడ్డలతో సకల ప్రయత్నం చేశారు.

తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనాలి : ఎమ్మెల్యే పల్లా

జనగామ వ్యవసాయ మార్కెట్‌లో తడిసిన ధాన్యానికి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుంచి బేషరతుగా కొనుగోలు చేయాలని స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మార్కెట్‌లో పెద్దఎత్తున రైతుల ధాన్యం తడిసి ముద్దయ్యిందనే సమాచారం అందుకొని వెంటనే అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్‌సింగ్‌తో మాట్లాడారు. ఇప్పటికే సరైన దిగుబడి రాక రైతులు ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం సకాలంలో మిల్లర్లతో కొనుగోలు చేయించని కారణంగానే రైతులు యార్డులో ఆరబెట్టుకున్న ధాన్యం వర్షార్పణం అయ్యిందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.

కొనుగోళ్లకు బ్యాంకు గ్యారెంటీ ఇవ్వాలి

జనగామ చౌరస్తా, అక్టోబర్ 30: ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలుకు రైస్‌మిల్లర్లు ప్రభుత్వ నిబంధనల ప్రకారం బ్యాంకు గ్యారెంటీ లేదా సెక్యూరిటీ డిపాజిట్ సమర్పించాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్, వెస్ట్ జోన్ డీసీపీ రాజ మహేంద్రనాయక్‌తో కలిసి కొనుగోళ్లపై మిల్లర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ మిల్లర్లు జీవో 27 ప్రకారం 10శాతం బ్యాంకు గ్యారెంటీ లేదంటే సెక్యూరిటీ డిపాజిట్ పది రోజుల్లోగా చెల్లించాలని తెలిపారు. దొడ్డు రకం ధాన్యానికి క్వింటాల్‌కు రూ.30, సన్న రకం ధాన్యానికి రూ.40 చొప్పున అదనపు మిల్లింగ్ చార్జీలను ప్రభుత్వం ఇస్తుందని పేర్కొన్నారు. జిల్లా సివిల్ సప్లై అధికారి సరస్వతి, సివిల్‌సప్లై డీఎం హాతీరామ్, మార్కెటింగ్ అధికారి నరేంద్ర పాల్గొన్నారు. జిల్లాలోని అన్ని పాఠశాలల్లో బాలికా, శిశు సాధికారత క్లబ్‌ల ఏర్పాటుపై సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ బాలికల భద్రతకు భరోసా కల్పించాలన్నారు. బాలికల సంరక్షణ కోసం డయల్ 100, 1098, 181 టోల్ ఫ్రీ నంబర్లను పాఠశాలల్లో ప్రదర్శించాలని సూచించారు. వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్, జిల్లా సంక్షేమ అధికారి ఫ్లోరెన్స్, జీసీడీవో గౌసియాబేగం పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలపై టోల్‌ఫ్రీ సేవలు

24/7 అందుబాటులో 1912 నంబర్

జనగామ, అక్టోబర్ 30 (నమస్తే తెలంగాణ) : విద్యుత్ వినియోగదారులకు 24/7 ఫిర్యాదుల కోసం 1912 టోల్‌ఫ్రీ నంబర్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు జనగామ సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజినీర్ టి.వేణుమాధవ్ తెలిపారు. టీజీ ఎన్పీడీసీఎల్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు అనేక సంస్కరణలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సేవలను కార్పొరేట్ కార్యాలయం నుంచి నిర్వహిస్తారని, జనగామ సర్కిల్ విద్యుత్ వినియోగదారులకు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి ట్రాన్స్‌ఫార్మర్‌పై టోల్‌ఫ్రీ నంబర్‌ను ముద్రించి ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తున్నట్లు చెప్పారు. 1912 ద్వారా చేసిన ఫిర్యాదును స్వీకరించి, సంబంధిత అధికారికి చేరవేసినట్లు ఫిర్యాదుదారుడికి మెసేజ్ సమాచారం వస్తుందన్నారు.

నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేపట్టాలి

పెంబర్తి కొనుగోలు కేంద్రంలో తేమ శాతాన్ని చూస్తున్న కలెక్టర్

జనగామ రూరల్/ లింగాలఘనపురం / చిల్పూరు/ రఘునాథపల్లి, అక్టోబర్ 30: నాణ్యత ప్రమాణాలతో ధాన్యం కొనుగోళ్లను చేపట్టాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులకు సూచించారు. బుధవారం జనగామ మండలం పెంబర్తి, లింగాలఘణపురం మండలం పటేలుగూడెం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. పలువురు రైతుల ధాన్యం తేమశాతాన్ని చూశారు. కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోళ్లు ఎప్పటికప్పుడు జరగాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం రికార్డులను పరిశీలించారు. సివిల్‌సప్లై అధికారి శ్రీనివాస్, జిల్లా మేనేజర్ హతీరామ్, డీసీఓ సరస్వతి, దేవా, ఏపీఎం శంకరయ్య, సీసీ శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. చిల్పూరు మండలం మల్కాపూర్, నష్కల్ గ్రామల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జూలుకుంట్ల లావణ్యా శిరీష్‌రెడ్డి ప్రారంభించారు. ఐకేపీ ఏపీఎం రమేశ్, సీసీ శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి కేశిరెడ్డి లక్ష్మారెడ్డి, మార్కెట్ డైరెక్టర్ యశ్వంత్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గడ్డమీది సురేశ్, ఎడవెల్లి మల్లారెడ్డి, చిల్పూర్ దేవస్థానం మాజీ చైర్మన్ మామిడాల యాదవ రెడ్డి పాల్గొన్నారు. రఘునాథపల్లి మండలం కుర్చపల్లి, కోమాల్ల, పత్తేషాపురం, భాంజీపేటల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను తహసీల్దార్ మొయిన్ ప్రారంభించారు. జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శివకుమార్, ఏపీఎం సారయ్య, డైరెక్టర్లు బంద కుమారస్వామి, మాజీ ఎంపీపీ మేకల వరలక్ష్మి-నరేందర్, మాజీ సర్పంచ్ మంజుల, మేకల మురళి, వల్లాల అశోక్ పాల్గొన్నారు.

లక్ష్మి పార్థివదేహాన్ని మెడికల్ కాలేజీకి అప్పగిస్తున్న ప్రతినిధులు

మెడికల్ కాలేజీకి పార్థివదేహం అప్పగింత

జనగామ, అక్టోబర్ 30 (నమస్తే తెలంగాణ) : యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం సారాజీపేటలో అనారోగ్యంతో మరణించిన మంత్రి లక్ష్మి(90) పార్థివ దేహాన్ని బుధవారం కుటుంబ సభ్యుల అంగీకారంతో వైద్య విద్యార్థుల ప్రాక్టికల్స్ కోసం జనగామ ప్రభుత్వ మెడికల్ కళాశాలకు అప్పగించారు. తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతల అసోసియేషన్ వరంగల్ ఆధ్వర్యంలో మృతురాలి కుమారుడు మంత్రి దేవేందర్, కూతుళ్లు, ఇతర కుటుంబ సభ్యుల అంగీకారంతో ప్రత్యేక అంబులెన్స్‌లో పార్థివదేహాన్ని మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ గోపాల్‌రావు, అనాటమీ విభాగం ప్రొఫెసర్లు మానస, జితేందర్‌కు అప్పగించారు. నేత్ర శరీర అవయవ దానాలు మానవాళికి మహా ఉపయోగాలని, మరణానంతరం అందరం నేత్ర అవయవ శరీర దానాలు చేసేందుకు ముందుకురావాలని ప్రిన్సిపాల్ గోపాల్‌రావు అన్నారు. వివరాలకు సెల్ నంబర్ 87905 48706కు సంప్రదించాలని కోరారు. ప్రేమ సేవా సదనం వ్యవస్థాపకుడు కుర్షద్‌పాషా, తెలంగాణ నేత్ర అవయవ శరీరదాతల అసోసియేషన్ అధ్యక్షుడు కోన్‌రెడ్డి మల్లారెడ్డి, సలహాదారులు ఆడెపు రాజేంద్రప్రసాద్, దళపతి, తాటిపల్లి జనార్దన్‌రెడ్డి పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి బియ్యం వితరణ

జఫర్‌గఢ్, అక్టోబర్ 30 : మండల కేంద్రానికి చెందిన బండల రాములు ఇటీవల మృతిచెందాడు. కుటుంబాన్ని గ్రామస్తులు బుధవారం పరామర్శించారు. కుటుంబ సభ్యులకు 25కిలోల బియ్యాన్ని అందించారు. దాతలు పట్టపూరి దాసు, తీగల నాగరాజు ఉన్నారు.

నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

కార్మికశాఖ కమిషనర్ కృష్ణ ఆదిత్యకు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

రఘునాథపల్లి, అక్టోబర్ 30: భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని వారి సంఘం రాష్ట్ర కార్యదర్శి రాసమల్ల కొంరయ్య కోరారు. ఈమేరకు తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్‌లోని అంజయ్య కార్మిక భవన్‌లో కార్మికశాఖ కమిషనర్ కృష్ణఆదిత్య, అసిస్టెంట్ కమిషనర్ గంగాధర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఆయన మాట్లాడుతూ వెల్ఫేర్‌బోర్డు ద్వారా కార్మికులకు సంక్షేమ పథకాలు అందించాలని, కార్మికులకు ఏదైనా ప్రమాదం జరిగితే ఇన్సూరెన్స్ కంపెనీలు కుంటిసాకులు చెబుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర నాయకులు దశరథ, గిన్నారపు మహేందర్, జిల్లా నాయకులు సాదిక్, కొమ్మగళ్ల కృష్ణ, నగిల్ల రాజు, ఇల్లందుల భిక్షపతి, భీమయ్య, డానియేల్, రాములు, రమేశ్, రాములు, చాట్ల మైసయ్య పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ ధర్నాపై డీఎల్‌పీఓ విచారణ

కొడకండ్ల, అక్టోబర్ 30: మండలంలోని పెద్దబాయితండాలో మాజీ సర్పంచ్ మంగళవారం పురుగులమందుతో ధర్నా చేసిన విషయమై కలెక్టర్ ఆదేశానుసారం బుధవారం డీఎల్‌పీఓ వెంకట్ రెడ్డి తండాలోని గ్రామపంచాయతీ వద్ద మాజీ సర్పంచ్ చేసిన ఆరోపణలపై సమగ్ర విచారణ చేపట్టారు. భవనం నిర్మించిన స్థలం ఒకటికాగా, జీపీకి దానం ఇచ్చిన స్థలం సర్వే నంబర్ వేరే ఉందనే విషయమై బిల్లులు నిలిపేసినట్లు తెలిపి, జీపీ భవనం నిర్మించిన స్థలం పత్రాలను సమర్పించి బిల్లులు విడుదల చేసుకోవచ్చని డీఎల్‌పీఓ తెలిపారు. ఎస్సై రాజు, ఎంపీడీఓ నాగశేషాద్రిసూరి, మాజీ సర్పంచ్ సునీత రమేశ్ పాల్గొన్నారు.

గంజాయి పట్టివేత.. వ్యక్తి అరెస్ట్

పాలకుర్తి, అక్టోబర్ 30: గంజాయి తరలిస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీస్‌స్టేషన్‌లో బుధవారం సీఐ గట్ల మహేందర్‌రెడ్డి వివరాలు వెల్లడించారు. ఒడిషా రాష్ట్రానికి చెందిన ఫైడా సురేశ్ మంగళవారం సాయంత్రం 6గంటలకు భద్రాచలం నుంచి హైదరాబాద్‌కు బైక్‌పై వెళ్తుండగా, ఎస్సై దూలం పవన్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీ చేశారు. కవర్‌లో సుమారు రూ.5.50లక్షల విలువైన 22కేజీల గంజాయిని లభించగా స్వాధీనం చేసుకున్నారు. సురేశ్ గంజాయిని భద్రాచలానికి చెందిన సోడా రవి వద్ద కొనుగోలు చేసి ఎక్కువకు అమ్ముతూ జల్సాలు చేస్తున్నాడు. సురేశ్ నుంచి గంజాయి స్వాధీనం చేసుకుని, బైక్‌ను సీజ్ చేశారు.

గంజాయి కేసులో ఒకరికి జైలు

స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 30 : గత ఏడాది గంజాయి రవాణా చేస్తూ పట్టుబడిన మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన రాజ్‌కుమార్‌కు బుధవారం జనగామ కోర్టు న్యాయమూర్తి డి.రవీంద్రశర్మ 14 నెలల జైలుశిక్షతోపాటు రూ.20వేలు జరిమానా విధించినట్లు సీఐ జి.వేణు తెలిపారు. బుధవారం సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. రాజ్‌కుమార్ గంజాయి రవాణా చేస్తుండగా స్టేషన్ ఘన్‌పూర్ పోలీసులు పట్టుకున్నారు. నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. కోర్టులో దర్యాప్తు అధికారి సీఐ ఎ.రాఘవేందర్ చార్జ్‌షీట్ దాఖలు చేయగా, ప్రస్తుత సీఐ జీ వేణు, కోర్టు హెడ్ కానిస్టేబుల్ జి.సంతోష్, కోర్ట్ లైసన్ ఆఫీసర్ ఎ.సారంగపాణి, ఏఎస్ఐ కేసుకు తగిన ఆధారాలు, సాక్షులను కోర్టులో హాజరుపరిచారు. జనగామ పబ్లిక్ ప్రాసిక్యూటర్ స్టీవెన్ కేసు వాదించగా, బుధవారం జిల్లా కోర్టు న్యాయమూర్తి నిందితుడికి 14నెలల జైలు శిక్షతోపాటు రూ.20వేలు జరిమాన విధించినట్లు తెలిపారు. సీఐ.జి.వేణు, కోర్టు హెడ్ కానిస్టేబుల్ జి.సంతోష్‌ను డీసీపీ బీ రాజామహేంద్ర నాయక్, ఏసీపీ భీంశర్మ అభినందించినట్లు తెలిపారు.

పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డీసీపీ

స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 30 : స్థానిక పోలీస్ స్టేషన్‌ను జనగామ డీసీపీ రాజమహేంద్రనాయక్ వార్షిక తనిఖీలో భాగంగా తనిఖీ చేశారు. బుధవారం రికార్డులు, కేస్ ఫైళ్లను పరిశీలించారు. పోలీస్ సిబ్బంది కిట్‌బాక్స్‌లు, స్మాల్ సర్వీస్, వీపీవో బుక్‌లను పరిశీలించారు. వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. నమోదైన కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఏసీసీ భీంశర్మ, సీఐ జి.వేణు, ఎస్సైలు వేణు, రమేశ్ పాల్గొన్నారు.

ప్రజలకు కడియం, తాటికొండ దీపావళి శుభాకాంక్షలు

స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 30 : స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి, మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య వేర్వేరు ప్రకటనల్లో బుధవారం దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ దీపావళి పేదల, రైతుల జీవితాల్లో వెలుగు నింపాలని కోరుకుంటున్నామని, పలు జాగ్రత్తలు పాటిస్తూ బాణసంచా కాల్చాలని నియోజకవర్గ ప్రజలకు సూచించారు.

ఎర్రబెల్లిపై తప్పుడు రాతలు రాసిన వ్యకిపై ఫిర్యాదు

ఎస్సైకి ఫిర్యాదు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పాలకుర్తి, అక్టోబర్ 30: మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుపై సోషల్ మీడియాలో తప్పుడు ఆరోపణలు చేసిన వ్యక్తిపై బీఆర్ఎస్ యువజన నాయకులు బుధవారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ యువజన నాయకుడు జోగు గోపీ మాట్లాడుతూ కొడకండ్ల మండలం మైదం చెరువుతండాకు చెందిన దారావత్ రాజేశ్‌నాయక్ సోషల్ మీడియాలో మాజీ మంత్రి ఎర్రబెల్లిపై తప్పుడు రాతలు రాస్తున్నాడని ఎస్సైకి ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని కోరారు. సోషల్ మీడియా యువజన నాయకులు గర్వందుల మల్లేశ్, దొంతమల్ల గణేశ్, జంపాల రాజు పాల్గొన్నారు.

క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలి

జనగామ, అక్టోబర్ 30 (నమస్తే తెలంగాణ) : విద్యార్థులు చదువుతోప